బుధవారం 08-5-2024

# ముందడుగు దినపత్రిక

సంపుటి: 1, సంచిక: 328, పేజీలు: 4 | ₹6

EPAPER.MUNDADUGU.COM

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD | KARIMNAGAR | WARANGAL | JAGITYAL | KHAMMAM | NALGONDA | MAHABOOBNAGAR | NIZAMABAD


మీ ప్రాంతంలో జరిగే ఏలాంటి సమస్య ఐనా ముందడుగు దృష్టికి తీసుకురండి.. సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేద్దాం. మీ ప్రాంతంలో మీరు ముందడుగు పౌర పాత్రికేయుడిగా పనిచెయొచ్చు.. మీ సమస్యలపై స్పందించండి..


Mundadugu whatsapp: 9491114616


email: mundadugu111@gmail.com


# తాను ఇస్లాంను, ముస్లింలను వ్యతిరేకించను

## అది మా పార్టీ విధానమే కాదు ● జాతీయ మీడియాతో మోడీ వ్యాఖ్యలు

**ముందడుగు జాతీయం:**

దేశంలో ఉన్న ఇస్లాంను, ముస్లింలను తాను ఎప్పుడు వ్యతిరేకించనని ప్రధాని మోడీ వ్యాఖ్యానించారు. సార్వత్రిక ఎన్నికల సమరం వాడీవేడిగా జరుగుతోన్న తరుణంలో ఓ జాతీయ మీడియాతో మాట్లాడిన ఆయన ఈవిధంగా స్పందించారు. ''అది మా విధానం కాదు. నెహ్రూ కాలం నుంచే వారు (విపక్షాలను ఉద్దేశించి) ఈ కథనాలు ప్రచారం చేస్తున్నారు. ముస్లిం వ్యతిరేకులు అంటూ మాపై ఆరోపణలు చేస్తున్నారు. దానినుంచి లబ్ధి పొందాలని చూస్తున్నారు. మమ్మల్ని వ్యతిరేకులుగా చూపించి.. తాము వారికి స్నేహితులమంటూ కపట ప్రేమను ప్రదర్శిస్తారు. కానీ ముస్లిం సమాజం చైతన్యవంతంగా మారింది. ట్రిపుల్ తలాక్ రద్దు చేసినప్పుడు వారి ఆందోళనపై నేను నిజాయతీగా ఉన్నానని ముస్లిం సోదరీమణులు భావించారు. ఆయుష్మాన్ కార్డులు ఇచ్చినప్పుడు, కొవిడ్ వ్యాక్సిన్లు అందుబాటులోకి తెచ్చినప్పుడు వారు అలాగే భావించారు. నేను ఎవరిపైనా వివక్ష చూపడం లేదని వారు అర్థం చేసుకున్నారు. విపక్షాలు అబద్ధాలు బయటపడ్డాయి. అదే వారి బాధ. అందుకే తప్పుదోవ పట్టించేందుకు రకరకాల అబద్ధాలు చెప్తూనే ఉంటారు'' అని మోడీ విపక్షాలపై విరుచుకుపడ్డారు.


PTI



## దయచేసి మా దేశానికి రండి

### భారతీయులకు మాల్దీవుల మంత్రి విజ్ఞప్తి

**ముందడుగు జాతీయం:**

మాల్దీవులకు వెళ్లే భారతీయ పర్యాటకుల సంఖ్య గణనీయంగా తగ్గింది. ఈ క్రమంలో పర్యాటకమే ప్రధాన ఆదాయ వనరుగా ఉన్న మాల్దీవుల ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రతికూల ప్రభావం పడుతోంది. భారతీయ పర్యాటకులు ఎక్కువగా లక్షద్వీప్ వెళ్తుండడంతో ఆ దేశ పర్యాటకం దివాళా తీసింది. దీంతో తమ దేశ ఆర్థిక వ్యవస్థకి సహకరించాలని ఆ దేశ మంత్రి ఇబ్రహీం ఫైసల్ భారతీయులకు విజ్ఞప్తి చేశారు. ఇరుదేశాల మధ్య బంధం చారిత్రకమైందని గుర్తు చేశారు. 'మనకు ఓ చరిత్ర ఉంది. కొత్తగా ఎన్నికైన మా ప్రభుత్వం భారత్ తో కలిసి పని చేయాలనుకుంటోంది. మేం ఎప్పుడూ శాంతి, స్నేహపూర్వక వాతావరణాన్ని ప్రోత్సహిస్తాం. మా ప్రభుత్వంతో పాటు దేశ ప్రజలు కూడా భారతీయులకు ఘన స్వాగతం పలుకుతున్నాం. దయచేసి మాల్దీవుల టూరిజంలో భాగం కావాలని పర్యాటక మంత్రిగా భారతీయులను కోరుతున్నాను.' అంటూ సోమవారం ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో కోరారు.

## రైతు భరోసా నిధులపై ఈసీ ఆంక్షలు

### పోలింగ్ తర్వాతే నిధులను విడుదల

**ముందడుగు తెలంగాణ**

తెలంగాణ రాష్ట్రంలో రైతు భరోసా నిధుల విడుదలపై కేంద్ర ఎన్నికల సంఘం ఆంక్షలు విధించింది. లోక్‌సభ ఎన్నికల పోలింగ్ తర్వాతే నిధులను విడుదల చేయాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. రైతు భరోసా చెల్లింపుల విషయంలో సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై ఎన్.వేణు కుమార్ ఈసీకి ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన ఈసీ..సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల నియమావళి ఉల్లంఘించారని పేర్కొంది. ఐదు ఎకరాలు పైబడి వ్యవసాయ భూమి ఉన్న




వారికి రైతు భరోసా నిధులను సోమవారం విడుదల చేసినట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు రైతుల ఖాతాల్లో నగదును జమ చేసే ప్రక్రియ చేపట్టింది. దాదాపు రూ.2వేల కోట్లకు పైగా నిధులు విడుదల చేసినట్టు సమాచారం. మూడు రోజుల్లో చెల్లింపుల ప్రక్రియ పూర్తవుతుందని అధికారులు భావించారు. తాజాగా ఈసీ ఆదేశాల నేపథ్యంలో రైతుల ఖాతాల్లో నగదు జమ చేసే ప్రక్రియకు బ్రేక్ పడింది.

## ప్రజ్వల్ రేవణ్ణను దేశం దాటించారు


- మాలాంటి వారిని అన్యాయంగా అరెస్ట్ చేసారు
- కోర్టు హాలు నుంచి బయటకు వస్తూ కవిత వ్యాఖ్యలు

వివరాలు 2లో



### పశ్చిమ బెంగాల్‌లో ఒక్కసారిగా కుండపోత వర్షం

వివరాలు 2లో




### గణితంలో 200కు గాను 212 మార్కులు వేశారు

వివరాలు 3లో



### బెల్టు నేడొక ఫ్యాషన్.. కానీ టైట్ బెల్టుతో పలు ఆనారోగ్య సమస్యలు

వివరాలు 4లో

ముందడుగు
బుధవారం, 08-5-2024, హైదరాబాద్

# రిజర్వ్‌లో కేజ్రీవాల్ బెయిల్

- గురువారం లేదా వచ్చే వారం విచారణ
- జ్యుడీషియల్ కస్టడీ పొడిగించిన అవెన్యూ కోర్టు

**ముందడుగు ఢిల్లీ:**




ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టులోనూ ఊరట లభించలేదు. ఆయన పెట్టుకున్న బెయిల్ పిటిషన్‌పై వాదనలు విన్న దేశ సర్వోన్నత న్యాయస్థానం తన నిర్ణయాన్ని రిజర్వ్‌లో ఉంచింది. తదుపరి విచారణ గురువారం లేదా వచ్చే వారంలో జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ కేసులో తనకు మధ్యంతర బెయిల్ మంజూరు చేయాలని కేజ్రీవాల్ సుప్రీంకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. కేజ్రీ పెట్టుకున్న బెయిల్ పిటిషన్‌పై ఇవాళ సుప్రీంకోర్టు విచారణ జరిపింది. లోక్‌సభ ఎన్నికల వేళ ఓ పార్టీ అధినేతగా ఆయన ప్రచారం చేయాల్సిన అవసరం ఉందని విచారణ సందర్భంగా న్యాయస్థానం అభిప్రాయపడింది. లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని, ఒకవేళ మధ్యంతర బెయిల్‌ను మంజూరు చేస్తే.. అప్పుడు ఎక్సైజ్ పాలసీ కేసుతో లింకున్న ఫైల్స్‌ను కేజ్రీ చూడరాదు అని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ముఖ్యమంత్రిగా అధికారిక బాధ్యతలు నిర్వర్తించొద్దని సూచించింది.

సుప్రీంకోర్టు అభిప్రాయాన్ని ఈడీ వ్యతిరేకించింది. సీఎం అయినంత మాత్రాన ఈ కేసును ప్రత్యేకంగా పరిగణించకూడదని అభిప్రాయపడింది. కేసుల విషయంలో రాజకీయ నాయకులకు మినహాయింపు ఉండకూడదని స్పష్టం చేసింది. ఇరు పక్షాల వాదనలూ విన్న అత్యున్నత న్యాయస్థానం ప్రస్తుతానికి ఎలాంటి ఆదేశాలూ ఇవ్వలేదు. తన నిర్ణయాన్ని రిజర్వ్‌లో ఉంచింది. మరోవైపు ఈ కేసులో కేజ్రీవాల్ జ్యుడీషియల్ కస్టడీని ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు మరోసారి పొడిగించింది. మే 20వ తేదీకి కేజ్రీ కస్టడీని పొడిగిస్తూ తీర్పు చెప్పింది.

# పశ్చిమ బెంగాల్‌లో ఒక్కసారిగా కుండపోత వర్షం

## భారీ వర్షం కారణంగా 12 మంది మృతి

**ముందడుగు పశ్చిమ బెంగాల్:**




దేశవ్యాప్తంగా గత కొన్ని రోజులుగా రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మండే ఎండలకు ప్రజలు తల్లడిల్లిపోయారు. అధిక ఉష్ణోగ్రతలు నమోదైన పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో సోమవారం సాయంత్రం ఒక్కసారిగా కుండపోత వర్షం కురిసింది. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడి భారీ వర్షం పడింది. దీంతో రోడ్లన్నీ పూర్తిగా జలమయమయ్యాయి. ఈ వర్షానికి రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. భారీ వర్షం కారణంగా రాష్ట్రంలో 12 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ విషయాన్ని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఎక్స్ వేదికగా వెల్లడించారు. పుర్బా బుర్ద్వాన్‌లో ఐదుగురు, పశ్చిమ్ మెదినీపూర్‌లో ఇద్దరు, పురూలియాలో ఇద్దరు ప్రాణలు కోల్పోయినట్లు చెప్పారు. నదియాలో గోడ కూలి ఇద్దరు, దక్షిణ 24 పరగణాల జిల్లాలో చెట్టుకూలి ఒకరు మృతి చెందినట్లు తెలిపారు. ఈ మేరకు మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వర్షాల కారణంగా మరణించిన వారికి ఎక్స్‌గ్రేషియా అందించనున్నట్లు వెల్లడించారు.

# ప్రజ్వల్ రేవణ్ణను దేశం దాటించారు

- మాలాంటి వారిని అన్యాయంగా అరెస్ట్ చేసారు
- కోర్టు హాలు నుంచి బయటకు వస్తూ కవిత వ్యాఖ్యలు

**ముందడుగు ఢిల్లీ:**



జేడీఎస్ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ వంటి వారిని దేశం దాటించి మాలాంటి వారిని అరెస్టు చేయడం చాలా అన్యాయం అని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. ఈ విషయం అందరూ గమనించాలని కోరుతున్నానని కవిత సూచించారు. మంగళవారంతో కవితకు జ్యుడీషియల్ కస్టడీ ముగియడంతో ఆమెను మంగళవారం కోర్టులో హాజరు పరిచారు. కవితకు ఈ నెల 14వ తేదీ దాకా కోర్టు జ్యుడిషియల్ కస్టడీ పొడిగించింది. ఈ సందర్భంగా కవిత కోర్టు హాలు నుంచి బయటకు వస్తూ పై వ్యాఖ్యలు చేశారు. జేడీఎస్ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ సెక్స్ స్కాండల్ వ్యవహారం కర్ణాటకలో రాజకీయ దుమారం రేపుతున్న సంగతి తెలిసిందే. లోక్‌సభ ఎన్నికల ప్రచారం మొత్తం సెక్స్ స్కాండల్ చుట్టూనే తిరిగింది. ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) బెంగళూరులోని బసవనగుడిలో గల మాజీ ఎమ్మెల్యే, ప్రజ్వల్ తండ్రి రేవణ్ణ ఇంట్లో సోమవారం తనిఖీలు నిర్వహించి కొన్ని వస్తువులను స్వాధీనం చేసుకొంది. మరోవైపు ప్రజ్వల్ స్వదేశానికి త్వరలో తిరిగి రావొచ్చనే అంచనాల నేపథ్యంలో బెంగళూరు విమానాశ్రయం వద్ద భద్రత సిబ్బంది అప్రమత్తం అయ్యారు.




# ఓటేసిన వారికోసం సింహాసనాలు, కిరీటాలు

## పోలింగ్ కేంద్రంలో రాచరికం ఏర్పాట్లు

**ముందడుగు కర్ణాటక:**

దేశంలో జరుగుతున్న సార్వత్రిక సమరం వేళ.. ఓటర్లను భారీ సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు రప్పించేందుకు ఎన్నికల సంఘం, స్థానిక యంత్రాంగాలు వినూత్న ఆలోచనలు చేస్తుంటాయి. దానిలో భాగంగా కర్ణాటకలోని షిమోగా జిల్లా పంచాయతీలో ఒక కేంద్రం వద్ద ఓటర్ల కోసం రాచరికం ఉట్టిపడే ఏర్పాట్లు చేశారు. ప్రజలే ప్రభువులు అనే ప్రజాస్వామ్య ఉద్దేశాన్ని ప్రతిబింబిస్తూ.. ఓటేసిన వారికోసం సింహాసనాలు, కిరీటాలు అందుబాటులో ఉంచారని జాతీయ మీడియా కథనం పేర్కొంది. దీనిపై ప్రజల నుంచి సానుకూల స్పందన వచ్చింది. తమ ఓటు హక్కును వినియోగించిన తర్వాత కిరీటాలు ధరించి, సింహాసనంపై ఆసీనులై ఫొటోలకు పోజులిస్తోన్న దృశ్యాలు వెలుగులోకి వచ్చాయి. ఇవి నెటిజన్లను ఆకట్టుకుంటున్నాయి.

# మినీఆఫ్రికా గ్రామంలో పోలింగ్ హడావుడి

## గుజరాత్ రాష్ట్రంలో 1,500 మందికి ఓటు హక్కు

**ముందడుగు గుజరాత్:**

దేశంలో అత్యంత అరుదుగా ఉన్న మినీఆఫ్రికా గ్రామంలో కూడా పోలింగ్ హడావుడి కనిపిస్తోంది. జునాఘడ్ ఎంపీ నియోజకవర్గ పరిధిలో ఉండే జంబుర్‌లో ఆఫ్రికాలోని సిద్దీ తెగకు చెందిన ఐదు వేల మంది ప్రజలు నివాసం ఉంటున్నారు. వీరి తాతలు ఆఫ్రికా ఖండం నుంచి భారత్‌కు వలస వచ్చారు. వారి సంతానామ్ గుజరాత్ రాష్ట్రంలో జీవిస్తోంది 2022లో తొలిసారిగా వీరికి ప్రభుత్వం ఓటుహక్కును కల్పించింది. మొత్తం 1,500 మందికి ఓటు హక్కు ఉంది. ప్రత్యేకంగా వీరి కోసం ఓ పోలింగ్ బూత్ కూడా ఏర్పాటుచేశారు. నేడు తమ సంప్రదాయ దుస్తులు ధరించి ఉత్సాహంగా డాన్స్‌లు చేస్తూ వీరు పోలింగ్ బూత్‌లకు తరలివచ్చి ఓటు హక్కు వినియోగించుకొన్నారు. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్‌లో కూడా మినీఆఫ్రికన్ గ్రామాలు ఉన్నాయి. దేశవ్యాప్తంగా వీరి జనాభా 0.25 మిలియన్లు ఉండొచ్చని అంచనా వేస్తున్నారు.




ముందడుగు
బుధవారం, 08-5-2024, హైదరాబాద్

# గణితంలో 200కు గాను 212 మార్కులు వేశారు

## దర్యాప్తుకు ఆదేశించిన విద్యాశాఖ అధికారులు

**ముందడుగు గుజరాత్:**

ఒక విద్యార్థికి పరీక్షా ఫలితాల్లో రెండు సబ్జెక్టుల్లో 200 మార్కుల కు గాను 212, 211 మార్కులు వచ్చాయి. ఈ రిజల్ట్ షీట్ చూసి ఆ విద్యార్థి, తల్లిదండ్రులతోపాటు అంతా షాక్ అయ్యారు. కంగుతి న్న విద్యాశాఖ అధికారులు దీనిపై దర్యాప్తునకు ఆదేశించారు. గుజ రాత్‌లోని దాహోద్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ఖరసనా గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న నాల్గవ తరగతి విద్యార్థిని వంశీబెన్ మనీ ష్భాయ్‌కు పరీక్షల్లో అనూహ్య ఫలితాలు వచ్చాయి. రెండు సబ్జె క్టులలో 200 మార్కుల కంటే ఎక్కువ వచ్చాయి. గుజరాతీ పరీక్షలో 200కుగాను 211,



ધોરણ અને વર્ગ:- ૪-બ બેઠક નંબર:- 1

| ક્રમ | વિષય | કુલ ગુણ | મેળવેલ ગુણ | મેળવેલ ગ્રેડ | વિષયના સંદર્ભમાં નોંધ |
|---|---|---|---|---|---|
| 1 | ગુજરાતી | 200 | 211 | A | |
| 2 | ગણિત | 200 | 212 | A | |
| 3 | પર્યાવરણ | 200 | 169 | A | |
| 4 | હિન્દી | 100 | 94 | A | |
| 5 | અંગ્રેજી | 100 | 95 | A | |
| 6 | | | | | |
| 7 | | | | | |

గణితంలో 200కుగాను 212 మార్కులు సాధించినట్లు రిజల్ట్ షీట్‌లో పేర్కొన్నారు. పరీక్షల్లో తనకు వచ్చిన ఈ మార్కులు చూసి విద్యార్థిని వంశీబెన్ ఆశ్చ ర్యపోయింది. ప్రొగ్రెస్ రిపోర్ట్‌ను తన పెరెంట్స్‌కు చూపించింది. దీంతో ఈ మార్కులు చూసి వారు కూడా షాక్ అయ్యారు. గుజరాత్ రాష్ట్ర విద్యాశాఖ అధికారులు దీనిపై స్పందించారు. ఆ మార్కు లను సవరించారు. గుజరాతీ పరీక్షలో 200కుగాను 191గా, గణితంలో 200కుగాను 190 మార్కులుగా మార్పు చేశారు. ఈ మేరకు కొత్త ప్రొగ్రెస్ రిపోర్ట్ జారీ చేశారు. తొలుత జరిగిన పొరపా టుపై దర్యాప్తునకు ఆదేశించారు.

# ఇతడి బాధ్యతకు సెల్యూట్..!

- చేతులు లేకున్నా కాలి వేళ్లతో ఓటు
- అంకిత్ సోని నేటి తరానికి ఆదర్శప్రాయుడు






**ముందడుగు గుజరాత్:**

ఓటు వేయకుండా నిర్లక్ష్యం చేసే వారు ఇతడిని చూసైనా బుద్ధి తెచ్చు కొవాలి. లోక్ సభ ఎన్నికల్లో అంకిత్ సోని అనే వ్యక్తి తనకు రెండు చేతులు లేకపోయినా కాలితో ఓటువేసి ఔరా అనిపించాడు. గుజరాత్‌లోని నడియా డ్‌లోని పోలింగ్ బూత్‌లో తన ఓటు వేశాడు. ఈ సందర్భంగా ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు వేయండి అంటూ అంకిత్ పిలుపునిచ్చాడు. రాజ్యాంగం తనకు కల్పించిన హక్కును వినియో గించుకున్నాడు. చిత్తశుద్ధి ఉండాలే గానీ దేనికీ అవిటితనం అడ్డుకాదని అతడు నిరూపించాడు. 20 ఏళ్ల క్రితం జరిగిన ఓ ప్రమాదంలో తన రెండు చేతులూ తెగిపోయాయని అంకిత్ సోని తెలిపాడు. అయినా గత 20 ఏళ్లలో తాను ఏనాడూ ఓటు వేయకుండా ఉం డలేదని చెప్పాడు. చేతులు లేకపోయి నా కాలి వేళ్లతో తాను ఓటు వేస్తానని తెలిపాడు. అంకిత్ కాలితో ఓటు వేసిన వీడియో నెట్టింట ప్రత్యక్షం కావడంతో వైరల్ అవుతోంది. వీడియో చూసిన నెటిజన్లు.. ఓటు వేసేందుకు బద్ధకించే వాళ్లు అంకిత్ సోనిని ఆదర్శంగా తీసు కోవాలని కామెంట్ చేస్తున్నారు.

# 2024లో మెట్ గాలాలో సుధారెడ్డి




**ముందడుగు హైదరాబాద్:**

హైదరాబాద్‌కు చెందిన ప్రఖ్యాత పరోపకారి మరియు వ్యాపారవేత్త సుధా రెడ్డి, మే 6న మెట్రోపాలిటన్ మ్యూజియం ఆఫ్ ఆర్ట్‌లో నిర్వ హించిన ప్రతిష్టాత్మక 2024 మెట్ గాలాలో ఆకర్షణీయంగా కనిపించా రు. 'స్లీపింగ్ బ్యూటీస్: రీవాకనింగ్ ఫ్యాషన్' అనే థీమ్‌ను ఆలింగనం చేసుకుంటూ, ఆమె రెడ్ కార్పెట్ సమిష్టి 2021లో ఆమె అద్భుతంగా అరంగేట్రం చేసిన తర్వాత థీమ్ మరియు 'గార్డెన్ ఆఫ్ టైమ్' డ్రెస్ కోడ్‌పై ఆమెకున్న లోతైన అవగాహ నకు నిజమైన ప్రతిబింబం.

కోటూరియర్ తరుణ్ తహిలియాని అటెలియర్ నుండి కస్టమ్ క్రియేష న్‌తో, ఫరా ఖాన్ అలీ నుండి అద్భుత మైన ఆభరణాలతో అనుబంధంగా, సుధా రెడ్డి రెడ్ కార్పెట్ మూమెంట్‌ను అందించారు. అది అవాంట్ గార్డ్ ఫ్లె యిర్‌తో సజావుగా కలగలిసిపోయిం ది. దేశం యొక్క ప్రస్తుత సృజనాత్మక మరియు సాంస్కృతిక విజృంభణను ప్రతిబింబిస్తుంది

# ఎంపి అభ్యర్థి 'భారత సుదర్శన్'కు జర్నలిస్టు సంఘాల మద్దతు

**ముందడుగు హైదరాబాద్:**

సామాన్యుడికి సమ న్యాయం, రాజ్యాధికారంలో భాగస్వామ్యం ఉండాలనే ఆశయంతో మల్కాజిగిరి పార్లమెంట్ స్వతంత్ర ఎం.పి అభ్య ర్థిగా పోటీ చేస్తున్న భారత సుదర్శన్' కు పలు జర్నలిస్టు, ప్రజా సంఘాలు మద్దతు తెలిపాయి. మద్దతు తెలిపినవారిలో సామాజిక న్యాయ జేఏసీ ఛైర్మన్ ప్రొ.ప్రభంజన్ యాదవ్, బీసీ జర్నలిస్టుల సంఘాల నాయకులు గోపి యాదవ్, పురుషోత్తం గౌడ్, సిల్వేరు శ్రీశైలం, గ్రేటర్ హైదరాద్ జర్న లిస్టుల సంఘం ప్రధాన కార్యదర్శి డి.నాగరాజు, పలువురు సీనియర్ జర్న లిస్టులు మద్దతు తెలిపారు. ప్రతి ఒక్కరూ మద్దతు తెలిపి "గాజు" గుర్తుకే ఓటు వేయాలన్నారు. బీసీలు రాజ్యాధికారంలో క్రియాశీల పాత్ర పోషిం చాలని జర్నలిస్టులు, ప్రజా సంఘాల నేతలు పిలుపునిచ్చారు.



# మహిళా ఆటో డ్రైవర్ల లోన్ చెల్లించిన లారెన్స్

## ఆనందంతో కన్నీళ్లు పెట్టుకున్న మహిళా ఆటో డ్రైవర్లు



**ముందడుగు తమిళనాడు:**

సేవే దైవం అని నమ్మే రాఘవ్ లారెన్స్ కొద్ది రోజుల క్రితం పేద రైతులకు పది ట్రాక్టర్లను బహుమతిగా ఇచ్చారు. లారెన్స్ చేసిన ఈ గొప్ప పనికి పలువురి ప్రశంసలు దక్కాయి. ఇప్పుడు రాఘవ్ లారెన్స్ కొందరు మహిళా ఆటో డ్రైవర్ల రుణాలను తిరిగి చెల్లించి ప్రశంసలు అం దుకున్నారు. రాఘవ్ లారెన్స్, ప్రముఖ యూట్యూబర్ బాలా కలిసి ఈ మంచి పనిని పూర్తి చేశారు. ఇటీవల రాఘవ లారెన్స్ ఓ మహిళకు కొత్త ఆటోను బహు మతిగా ఇచ్చాడు. అదే రోజు చాలమంది మహిళా ఆటో డ్రైవర్లు లారెన్స్ ను కలిశారు. ఆటో కొనుగోళ్లకు తీసుకు న్న అప్పు చెల్లించడానికే తమ కూలి డబ్బులు సరిపోతున్నాయని మహిళలు వాపోయారు. దీంతో చలించిపోయిన లారెన్స్ వారి బ్యాంకు రుణాలను క్లియర్ చేసే పనిలో పడ్డారు. పది మంది మహి ళలకు వారి రుణాలు క్లియర్ చేసిన రికార్డులను బహుమతిగా ఇచ్చారు. ఈ సందర్భంగా లారెన్స్ చేసిన సహాయా నికి మహిళా ఆటో డ్రైవర్లు ఆనందంతో కన్నీళ్లు పెట్టుకున్నారు. అభిమానులు, నెటిజన్లు లారెన్స్ నిర్ణయంపై ప్రశంసలు కురిపిస్తున్నారు. 'నువ్వు దేవుడివి సామీ', 'మీరు గ్రేట్ సార్', ' మీ మంచి పనులు ఇలాగే కొనసాగాలి' అంటూ కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు.

ముందడుగు
బుధవారం, 08-5-2024, హైదరాబాద్

## బెల్టు నేడొక ఫ్యాషన్.. కానీ టైట్ బెల్టుతో పలు అనారోగ్య సమస్యలు

**ముందడుగు ప్రత్యేకం:**

యువతీ, యువకులు రోజురోజుకు కొత్త ట్రెండ్ ఫాలో అవుతున్నారు. ఇప్పుడు బెల్టు పెట్టుకోవడం ఒక ఫ్యాషన్ గా మారింది. అసవరం ఉన్నా లేకున్నా.. ఏ డ్రెస్ మీద అయినా పెట్టేస్తున్నారు. కేవలం పురుషులు మాత్రమే కాదు.. స్త్రీలు కూడా బెల్టు పెట్టుకుంటూ ఉంటారు. ఈ రోజుల్లో అందరూ స్టైల్ గా కనపడటానికి ఇష్టపడుతున్నారు. ఒకప్పుడు అవసరం ఉంటేనే బెల్లు పెట్టుకునే వారు కానీ... ఇప్పుడు బెల్టు పెట్టుకోవడం ఒక ఫ్యాషన్. అసవరం ఉన్నా లేకున్నా.. ఏ డ్రెస్ మీద అయినా పెట్టేస్తున్నారు. కేవలం పురుషులు మాత్రమే కాదు.. స్త్రీలు కూడా బెల్టు పెట్టుకుంటూ ఉంటారు.

### టైట్ బెల్ట్ అలవాటు మార్చుకోండి

ఈరోజుల్లో స్త్రీ, పురుషులిద్దరూ జీన్స్ ప్యాంటు ధరిస్తున్నారు. కొందరు బెల్ట్ లేకుండా జీన్స్ ధరిస్తే, కొందరు ప్యాంట్ ఫిట్టింగ్‌ను నిర్వహించడానికి బెల్ట్‌ను కట్టుకుంటారు. కొందరికి బెల్టులు చాలా టైట్ గా ధరించే అలవాటు కూడా ఉంటుంది. మీరు కూడా ఇలా చేస్తే, ఈ రోజు నుండి ఈ అలవాటును మార్చుకోండి ఎందుకంటే దీని వలన మీరు చాలా సమస్యలను ఎదుర్కోవలసి ఉంటుంది. బెల్ట్ మాత్రమే కాదు, ప్యాంటును చాలా గట్టిగా కట్టుకోవడం వల్ల కూడా చాలా సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది.



### వెన్నెముక దృఢత్వం ఏర్పడుతొంది

బిగుతుగా ఉండే బెల్టులు ధరించడం వల్ల వెన్ను ఎముకలు కూడా ప్రభావితమవుతాయి, దీని కారణంగా మీరు వెన్నునొప్పికి గురవుతారు. సిస్టిక్ నాడి, అనేక ఇతర నరాలు మీ నడుము చుట్టూ వెళతాయి. ఇది ఒత్తిడి కారణంగా మీ శరీరానికి హాని కలిగిస్తుంది. ఇది మీ పాదాలు ఉబ్బడానికి కారణం కావచ్చు. బిగుతుగా ఉండే బెల్టులు ధరించడం వల్ల వెన్నెముక దృఢత్వం ఏర్పడుతుంది. ఇది గురుత్వాకర్షణ కేంద్రాన్ని కూడా మారుస్తుంది, మోకాలి కీళ్లపై ఒత్తిడిని కలిగిస్తుంది. దీని వల్ల భవిష్యత్తులో మెకాలి నొప్పులు వచ్చే అవకాశం కూడా ఎక్కువగా ఉంది.

### కటి ప్రాంతంపై ఒత్తిడి

టైట్ బెల్ట్ పెట్టుకోవడం వల్ల నరాల సమస్య పెరుగుతుంది. ఇది నడుము లేదా పొత్తికడుపులో తిమ్మిరిని కలిగిస్తుంది. టైట్ బెల్ట్ ధరించడం వల్ల రక్తనాళాల్లో రక్త సరఫరా జరగదు. దీని వల్ల ఉదర కండరాలు పనిచేయడం మానేస్తుంది. బిగుతుగా ఉండే బెల్ట్ ధరించడం వల్ల గుండెల్లో మంట , యాసిడ్ రిఫ్లెక్స్ ఎక్కువ కావచ్చు, నిజానికి, బిగుతుగా ఉండే బెల్ట్ మీ కడుపుపై ఒత్తిడి తెస్తుంది, దీనివల్ల కడుపులోని ఆమ్లం గొంతులోకి చేరుతుంది. ఇది ఎసిడిటీ సమస్యలను కలిగిస్తుంది. టైట్ బెల్ట్ ధరించడం వల్ల కటి ప్రాంతంపై ఒత్తిడి ఏర్పడుతుంది, ఇది పునరుత్పత్తి అవయవాలను ప్రభావితం చేస్తుంది. సంతానోత్పత్తిని ప్రభావితం చేస్తుంది. అంటే గర్భం దాల్చే అవకాశాలను తగ్గిస్తుంది.

## పోస్టల్ బ్యాలెట్ ఓటర్లను మభ్యపెడుతున్నారు

- అధికారుల సహాయంతో ఖూనీ చేస్తున్నారు
- ఈసీకి ఫిర్యాదు చేసిన జెడీ లక్ష్మీనారాయణ

**ముందడుగు విశాఖపట్నం:**

పోస్టల్ బ్యాలెట్ ఓటర్ల పూర్తి వివరాలు ఒక అధికార పార్టీకి చెందిన అభ్యర్థులకు మాత్రమే ఆర్ఓ ఇవ్వడం దుర్మార్గపు చర్య అని, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే అని స్పష్టంగా అర్థం అవుతుందని జై భారత్ పార్టీ అధ్యక్షులు విశాఖ ఉత్తర నియోజకవర్గం అసెంబ్లీ అభ్యర్థి జేడీ లక్ష్మీనారాయణ అన్నారు. మిగిలిన పార్టీల అభ్యర్థులకు అదే వివరాలను స్వయంగా అభ్యర్థి అడిగినా కూడా పూర్తి సమాచారం ఇస్తామని చెప్పి అనేక కారణాలు చెప్పి సమాచారం ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఏయూ క్యాంపస్ లో పోస్టల్ బ్యాలెట్ ఓటర్లు బారులు తీరారు. అదే సమయంలో పోలింగ్ బూత్ ను సందర్శించిన జెడి అక్కడి ఓటర్లు కలిసి కొన్ని వాస్తవాలు తెలుసుకొని షాక్ కు గురయ్యారు. అక్కడ ఓటర్లు సమాచారం ప్రకారం



మీరు ఓటు కేకే రాజు వేశారా? ఒకవేళ వేయకపోతే కేకే రాజుకి ఓటు వేయాలని ఓటర్లు మభ్య పెడుతున్నారని వారు వాపోతున్నారు. కొంతమంది ఓటర్లు ఓటు వేసేటప్పుడు ఫోటో తీసి అధికార పార్టీ కార్యకర్తలకు పంపగా ఆ ఓటర్ కు ఫోన్ ద్వారా డబ్బులు పంపిణీ చేస్తున్నారని తెలుస్తోంది. ఈ విషయాలపై జేడీ లక్ష్మీనారాయణ ఎలక్షన్ కమిషనర్ ముఖేష్ కుమార్ మీనాకు ఫిర్యాదు చేశారు. ఆయన వెంటనే తగు చర్యలు తీసుకుంటూ పోలింగ్ బూత్ లోకి సెల్ ఫోన్ అనుమతిని నిరాకరించారు ఎట్టి పరిస్థితులలోనూ ఓటర్లు సెల్ ఫోన్ ను పోలింగ్ బూత్ లోకి తీసుకు రానివ్వకూడదని ఆదేశాలు ఇచ్చారు. ఈ విధంగా అధికార పార్టీ ప్రభుత్వ అధికారులు సహాయంతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు జేడీ ఆరోపించారు.

## సింగిల్ హ్యాండ్‌కి ఓటు వేయండి ఆర్ఆర్ఆర్ ని గెలిపించండి

- సినీ హీరో దగ్గుబాటి వెంకటేష్
- కమాన్ ఖమ్మం అంటూ వెంకీమామ సందడి
- ర్యాలీలో పాల్గొన్న మంత్రి పొంగులేటి, ఎంపీ రేణుకా చౌదరి

**ముందడుగు :**

అమ్మా.... అక్క... బాబూ.. తాతా... చెల్లి.... తమ్ముడూ ఈవీఎంలో మూడో నెంబర్ "గుర్తుం"దా...! అదేనండి మన హస్తం గుర్తు. మే 13వ తేదీ జరిగే ఎన్నికల్లో మన ఆర్ఆర్ఆర్ కి ఓటు వేసి గెలిపించండి అంటూ సినీ హీరో దగ్గుబాటి వెంకటేష్ పేర్కొన్నారు. ఖమ్మంలోని మయూరి సెంటర్ నుంచి పాత బస్టాండ్, జెడ్పీసెంటర్, పాత కలెక్టరేట్ మీదుగా ఇల్లందు క్రాస్ రోడ్ వరకు రామసహాయం రఘురాం రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ రోడ్ షో నిర్వహించారు. మంత్రి పొంగులేటి, ఎంపీ రేణుకా చౌదరి, అభ్యర్థి ఆర్ఆర్ఆర్ పాల్గొన్న ఈ రోడ్ షోలో వెంకటేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే...! అక్కడ భద్రాచలంలో శ్రీ రాముడు... ఇక్కడ ఖమ్మంలో రఘురాముడు... అలాంటి రఘురాముడికి ఓటువేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలి. అందరికీ "గుర్తుం"ది...! కదా...మే 13..! ఆ రోజు ఈవీఎంలో మూడో నెంబర్ హస్తం గుర్తుకు వేయండి. ఓటు వేయడం మన బాధ్యత... మన హక్కు.... అంటూ తన ప్రసంగాన్ని ముగించారు.



## వెంకట్రామిరెడ్డి డబ్బు కోసం రాజకీయాలకు రాలేదు

### మెదక్ ప్రచార సభలో సీఎం కేసీఆర్

**ముందడుగు :**

కాంగ్రెస్ మోసాల నుంచి రాష్ట్రాన్ని కాపాడాలన్నా, నదుల నీళ్లు దక్కించుకోవాలన్నా, కరెంటు మనది మనకు రావాలన్నా, బీఆర్ఎస్ ఎంపీలు గెలవాలని ఆ పార్టీ అధినేత కేసీఆర్ అన్నారు. బీఆర్ఎస్ ఎంపీలు గెలిస్తేనే అందర్నీ కాపాడగలరని పేర్కొన్నారు. మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో కేసీఆర్ రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ.. విద్యావంతుడు, తెలివితేటలు ఉన్నవాడు, రిటైర్డ్ ఐపీఎస్ ఆఫీసర్ అయిన వెంకట్రామిరెడ్డిని గెలిపించాలని కోరారు. వెంకట్రామిరెడ్డి డబ్బుల కోసం, స్వార్థం కోసం రాజకీయాల్లోకి రాలేదని, మెదక్ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలన్న ప్రేమతో వచ్చారని స్పష్టం చేశారు. మెదక్ బీజేపీ అభ్యర్థి నూటికి నూరు అబద్ధాలు మాట్లాడతారని కేసీఆర్ విమర్శించారు. మోదీది ఎంత గ్యాసో.. రఘునందన్‌రావుది కూడా అంతే గ్యాస్.. అందులో ఏ అనుమానం లేదని అన్నారు.